శ్రీ గణేశ దైవజ్ఞ విరచిత

# జాతకాలంకారము




దైవజ్ఞ శిరోమణి

డా॥ ముదుండి విశ్వనాథరాజు Ph.D.

# జాతకాలంకారము

## 1. సంజ్ఞాధ్యాయము

### మంగళాచరణము

సానన్దం ప్రణిపత్య సిద్ధిసదనం లమ్బోదరం భారతీం
సూర్యాది గ్రహమణ్డలం నిజగురుం భక్త్యా హృదబ్జే స్థితమ్।
మేషామంఘ్రి సరోరుహస్మరణతో నానావిధాః సిద్ధయః।
సిద్ధిం యాన్తి లఘు ప్రయాన్తి విలయం ప్రత్యూహశైలవ్రజాః। 1

సద్భావాకలితం పదార్థలలితం యోగాఙ్గలీలార్చితం
శ్రీమద్భాగవతం శుకాస్యగలితం యచ్ఛ్రీధరస్వామినా
సవ్యక్తం క్రియతే గణేశకవినా గాథోక్తితజ్జాతకం
వృత్తస్రగ్ధరయా జనాదిసుఫలం జ్యోతిర్విదాం జీవనమ్।। 2

ఎవరి చరణకమలములను స్మరించిన వివిధ ప్రకారములైన కోరిన కోరికలు కార్యములు సిద్ధించునో, విఘ్నముల సమూహములు నాశనమగునో అందరి హృదయములందు నివాసముండి ఆనందమును కలిగించునో అటువంటి విష్ణువు, గణేశుడు, సరస్వతి సూర్యాది గ్రహములకు, నిజ గురువులకు భక్తిపూర్వకముగా నమస్కారము చేయుదును. విష్ణుభక్తితో విశిష్టము, పదములు అర్థములతో సుందరము, భక్తియోగముతో ప్రశస్తము, ప్రాణిసముదాయమునకు శుభఫలప్రదము, పరమాత్మను తెలిసికొను వారికి జీవనరూపమైన శ్రీశుకముని ముఖము నుండి బయటకు వచ్చిన శ్రీ భాగవత మహాపురాణము ఏ విధముగా శ్రీధరస్వామి ద్వారా తెలియజేయబడినదో అదేవిధముగా శ్రీ గణేశదైవజ్ఞుడనైన నేను జీవుల శుభాశుభ ఫలములతో కూడిన 'శుకజాతక' నామక గ్రంథమును స్రగ్ధరా ఛందములో స్పష్టముగా తెలియజేయుదును.

### గ్రంథ నిర్మాణ కారణము

యత్పూర్వం పరమం శుకాస్యగలితం సజ్జాతకం ఫక్కికా
రూపం గూఢతమం తదేవ విశదం కుర్వే గణేశోऽస్మ్యహమ్
దైవజ్ఞః సుతరాం యశః సుఖమతిః శ్రీహర్షదం స్రగ్ధరా
వృత్తైశ్చారు నృణాం శుభాయనపదం శ్రీమచ్ఛివానుజ్ఞయా 3

# 2. భావాధ్యాయము

**శుకానన సరోరుహాద్ గలితమత్ర భూమీతలే**
**ఫలం పరమసున్దరం సకలమాకలయ్యాధునా**
**బ్రవీమి తనుభావత: ప్రవరదైవవిత్తోషదం**
**యదత్ర మమ చాపలం కిమపి తత్క్షమధ్వం బుధా:॥ 1**

ఈ పృధివిపై శుకముని ముఖారవిందమునుండి వెలువడిన అత్యంత సుందరమైన జాతకసంబంధమైన భావఫలమును విచారించి నేను ప్రసిద్ధులైన జ్యోతిషులకు సంతోషమును కలిగించు భావఫలములను తెలిపెదను. ఈ భావ ఫలములను తెలుపుటలో నా చపలత్వమున్న విద్వాంసులు క్షమించవలెను.

### తనుభావ అశుభ ఫలము

**దేహధీశ: సపాపో వ్యయరిపుమృతిగశ్చేత్తదా దేహసౌఖ్యం**
**న స్యాజ్జన్తో ర్నిజర్క్షే వ్యరిపుమృతిపస్తత్ఫలస్త్వైవ కర్తా**
**మూర్తౌ చేత్ క్రూరఖేటస్తదను తనుపతి: స్వీయవీర్యేణ హీనో**
**నానాతఙ్కాకుల: స్యాద్ వ్రజతి హి మనుజో వ్యాధిమాధి ప్రకోపమ్॥ 2**

పాపగ్రహముతో కూడిన లగ్నేశుడు లగ్నమునుండి 6,8,12 స్థానములలో నున్న మానవునకు శరీరసుఖముండదు. ద్వాదశేశుడు ద్వాదశములో, షష్ఠేశుడు షష్ఠములో, అష్టమేశుడు అష్టమములోనున్న శరీర సుఖముండదు. లగ్నములో పాప గ్రహముండి లగ్నస్వామి బలహీనముగానున్న జాతకుడు భయాదిశంకలతో రోగచింతలతో కూడియుండును.

విశేషము – ఏభావమైన తనస్వామితో శుభగ్రహముతో చూడబడిన ఆ భావము నకు వృద్ధి కలుగును. అశుభగ్రహ సంయోగము వలన హాని కలుగును. ఏ భావస్వామి యైన తన నీచరాశిలో లేక శత్రుక్షేత్రములో నిర్బలమైన లేక పాపగ్రహ దృష్టమైన, అస్తంగతమైన, లేక లగ్నము నుండి 6,8,12 స్థానములలో నున్న ఆ భావమునకు నాశము కలుగును. స్వోచ్ఛ, మిత్రక్షేత్ర, స్వక్షేత్ర, మూలత్రికోణ, శుభ షడ్వర్గ లేక కేంద్ర త్రికోణములలోనున్న లేక శుభగ్రహములతో చూడబడిన భావమునకు వృద్ధికలుగును. అధమ యోగకారక గ్రహము శుభగ్రహముతో కూడిన లేక చూడబడిన అశుభఫలమునకు న్యూనత్వము, శుభగ్రహము అధమ యోగకారక గ్రహముతో కూడిన లేక చూడబడిన శుభఫలమునకు న్యూనత్వముకలుగును. ఏ భావము నుండియైన 1,4,7,10,9,5 స్థానములలో శుభగ్రహమున్న లేక దృష్టియున్న దానికి

# 3. యోగాధ్యాయము

## యోగవైశిష్ట్యము

**గ్రహాధీనా యోగాః సదసదభిధానా జనిమతాం**
**తతో యోగాధీనం ఫలమితి పురాణైః సముదితమ్**
**అతోవక్ష్యే యోగాన్ సకల గణకానన్దజనకాన్**
**శుకాస్యాదుద్భూతం మతమహ మిహాలోక్య రుచిరమ్ ॥ 1**

ప్రాణుల శుభాశుభయోగములు గ్రహముల ఆధీనములు, ఫలములు యోగాధీనములు. ఈ విధముగా వసిష్ఠాది మహర్షులు తెలిపిరి. ఈ కారణముచే శుకదేవుని ముఖము నుండి వెలువడిన సుందరమైన మతములను విచారించి జ్యోతిషులందరకు ఆనందమును కలిగించు యోగమును తెలిపెదను.

## క్రోధాది దుష్టయోగములు

**ఋక్షేశః క్షీణవీర్యః సుతనవమగతో మానవో మన్యుమాన్వ**
**రాశీశే సజ్ఞనాథే రిపునిధనగృహే ప్రాన్త్యగే దుర్బలః స్యాత్**
**ధర్మద్వేష్యాష్టనాథాః ఖలఖరయుతాః స్థానకే క్వాపి సంస్థాః**
**తైర్దృష్టాః స్యాత్తదానీం పరపురుషరతా సున్దరీ తస్య పుంసః॥ 2**

జన్మరాశినాథుడు నిర్బలుడై జన్మలగ్నము నుండి త్రికోణము (5,9)లోనున్న మనుష్యుడు క్రోధి యగును. లగ్నేశునితో కూడి జన్మరాశి స్వామి త్రికములో (6,8,12) నున్న అతడు దుర్బలుడగును. పాపగ్రహముతో కూడి లగ్నమునుండి 9,6,8 స్థానముల స్వామి ఏదైన స్థానములోనుండి పాపగ్రహములతో చూడబడిన ఆ మనుష్యుని సతి వ్యభిచారిణియగును.

## జారజాది యోగములు

**మాతృస్థానే స్థితౌచేత్ కుజవిధుసహితౌ షష్ఠరన్ధ్రాధినాథౌ**
**స్యాతాం తస్య ప్రసూతౌ భవతి ఖలునరస్త్వన్యజాతస్తదానీమ్**
**క్వాపి స్థానేస్థితౌ స్తః కలుషఖగయుతౌ భాగ్యషష్ఠాదినాథౌ**
**చేదేవం రాహుణా వా తదను చ శిఖినా సంయుతావన్యజాతః॥ 3**

మనుష్యుని జన్మసమయములో కుజచంద్రులతో కూడిన షష్ఠేశుడు అష్టమేశుడు లగ్నమునుండి చతుర్థభావములోనున్న అతడు పరజాతు (తండ్రి కాక ఇతర పురుషుని వలన పుట్టినవాడు)డగును. ఇదేవిధముగా పాపగ్రహములతో కూడిన లేక రాహుకేతువులతో కూడిన నవమస్థానస్వామి, షష్ఠస్థానస్వామి ఏ స్థానములనైనా నున్నచో మనుష్యుడు పరజాతుడగును.

**End of Preview.**

**Rest of the book can be read @**

http://kinige.com/book/Jatakalankaramu+Revised

* * *